# అధ్యయనం ఆచరణ

తమ్మినేని వీరభద్రం

ప్రజాశక్తి బుక్‌హౌస్

# అధ్యయనం - ఆచరణ

తమ్మినేని వీరభద్రం

# అధ్యయనం - ఆచరణ

తమ్మినేని వీరభద్రం

**ప్రజాశక్తి బుక్‌హౌస్ - తెలంగాణ**

*ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర*

*హైదరాబాద్ -20, ఫోన్ : 040 - 27660013*

106756

ప్రచురణ సంఖ్య : 1341

ప్రథమ ముద్రణ : అక్టోబర్, 2014
ద్వితీయ ముద్రణ : నవంబర్, 2014
తృతీయ ముద్రణ : జనవరి, 2015

వెల : ₹ 70/-

ప్రతులకు
**ప్రజాశక్తి బుక్‌హౌస్** - తెలంగాణ
*ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర*
*హైదరాబాద్ -20, ఫోన్ : 040 - 27660013*

బ్రాంచీలు
హైదరాబాద్ - చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి (ఎస్.వి.కె.), ఇ.సి.ఐ.ఎల్.
నల్గొండ, హన్మకొండ, కరీంనగర్, ఖమ్మం
విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరు, ఒంగోలు

ముద్రణ
ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

website : www.psbh.in

# విషయసూచిక


ముందుమాట ............................................................ 7

మార్క్సిస్టు అధ్యయనం ఎందుకు ? ఎలా ? ................................. 9

ఆటంకాలను అధిగమించేది అధ్యయనమే ................................. 19

'అధ్యయనం'లో వైరుధ్యం ................................................ 27

ఆచరణ – సిద్ధాంతం ....................................................... 33

కమ్యూనిస్టు పత్రికల ప్రాధాన్యత............................................ 39

మార్క్సిస్టు అధ్యయన కేంద్రాల ఆవశ్యకత ................................. 45

ఖమ్మం సండే స్టడీ సర్కిల్ గురించి కొన్ని విషయాలు ...................... 51

కమ్యూనిస్టులు మారాలా? ................................................. 55

ఏది సత్యం? ............................................................... 61

నమ్మటం ఎలా? ............................................................ 69

మనిషి పరాయీకరణ ....................................................... 75

మతం గురించి మార్క్స్ చెప్పింది
సరిగ్గానే అర్థం చేసుకుంటున్నామా ? ...................................... 85

పెట్టుబడి – పేదరికం ................................................................... 91

ఆర్థిక సంక్షోభం అసలు కారణం ...................................................... 99

కేంద్ర రాష్ట్ర సంబంధాలు ఒక పరిశీలన ................................ 107

పార్టీ ప్రాధాన్యత సభ్యుల విధులు ......................................... 119

పార్టీ – ప్రజాసంఘాలు ప్రజాతంత్ర పని విధానం ...................... 127

సాంస్కృతిక రంగంలో పార్టీ కర్తవ్యాలు .................................. 135

# ముందుమాట

**ఆ**చరణ నుండి సిద్ధాంతం రూపుదిద్దుకొంటుంది. ఆ సిద్ధాంతం మరింత మెరుగైన ఆచరణకు దారి చూపుతుంది. ఇప్పటికే ఆచరణలో నిగ్గుతేలిన సైద్ధాంతిక అంశాలు గ్రంథరూపంలో నిక్షిప్తమై ఉంటాయి. ఆ సైద్ధాంతిక పరిజ్ఞానాన్ని సొంతం చేసుకోవడానికి అధ్యయనం సాధనం. ఈ విధంగా అధ్యయనం, ఆచరణ, సిద్ధాంతం- వీటన్నింటికి పరస్పర సంబంధం ఉంది. ఈ పుస్తక రచయిత, సిపిఐ(ఎం) తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు మిలిటెంట్ నేతగా పేరుంది. ఇదే సమయంలో ఆయన అధ్యయనానికీ సమాన ప్రాధాన్యతనిచ్చే వ్యక్తి. తాను స్వయంగా అధ్యయనం చేయడమే కాకుండా, ఖమ్మం స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అధ్యయనాన్ని ఒక సమిష్టి కృషిగా, పార్టీ నేతలు, కార్యకర్తల్లో పెంపొందించిన వ్యక్తి ఆయన. కేవలం రోజువారీ రాజకీయ సమస్యలపైనే కాకుండా, మార్క్సిస్టు మూలసూత్రాలను, వాటి మూల రచనల్లోకి వెళ్ళి పరిశీలించడం ఖమ్మం స్డడీ సర్కిల్ విశిష్టత. మూల సూత్రాలను ప్రస్తుత పరిస్థితులకు అన్వయించుకుంటూ, సజీవమైన చర్చల ద్వారా మార్క్సిస్టు క్లాసిక్స్ పట్ల ఆసక్తిని, అనురక్తిని పెంచింది ఖమ్మం స్టడీ సర్కిల్. కొన్నేళ్ళుగా వారం, వారం నిరంతరాయంగా కొనసాగుతున్న ఈ అధ్యయన కృషిలో కీలకమైన వ్యక్తి తమ్మినేని. ఆయనలోని అధ్యయన పార్శ్వానికి అద్దం పడుతుంది ఈ వ్యాససంకలనం.

సిపిఐ(ఎం) రాష్ట్రకమిటీ సైద్ధాంతిక మాసపత్రిక 'మార్క్సిస్టు'లో గత కొన్నేళ్లుగా ఆయన రాసిన వ్యాసాలు ఇవి. అధ్యయనం ప్రాధాన్యత, ఓ పుస్తకాన్ని ఎలా అధ్యయనం చెయ్యాలి అన్న అంశాలతో మొదలవుతుంది ఈ పుస్తకం. తర్వాత మార్క్సిస్టు

తత్వ శాస్త్రంలోని పరాయీకరణ, మతం లాంటి పలు ప్రధాన అంశాలను ఆయన వివరిస్తారు. సంక్షోభం అంటే ఏమిటి లాంటి అనేక మార్క్సిస్టు అర్థశాస్త్ర విషయాలు దీనిలో ఉన్నాయి. పార్టీ నిర్మాణం, ప్రజాసంఘాల పాత్ర లాంటి సంస్థాగత అంశాలు, కేంద్ర రాష్ట్ర సంబంధాలు లాంటి రాజకీయ అంశాలు, సాంస్కృతిక రంగంలో పార్టీ కర్తవ్యాలు మొదలైన విషయాలు ఈ సంకలనంలో పొందుపరచబడ్డాయి. మార్క్సిస్టు అధ్యయన కేంద్రాల ప్రాధాన్యత, ఖమ్మం స్టడీ సర్కిల్ గురించిన సవివరమైన వ్యాసాలకు దీనిలో సముచిత స్థానం కల్పించబడింది. కమ్యూనిస్టు కార్యకర్తలకే కాకుండా, ఒక క్రమపద్ధతిలో అధ్యయనాన్ని పెంపొందించుకోవాలనుకునే ప్రతి ఒక్కరికి ఈ పుస్తకం సహాయపడుతుంది. దీన్ని పాఠకులు సద్వినియోగపరుచుకుంటారని ఆశిస్తున్నాము.

**– ప్రజాశక్తి బుక్‌హౌస్,**

**హైదరాబాదు.**

# మార్క్సిస్టు అధ్యయనం ఎందుకు? ఎలా?

ప్రపంచం ప్రపంచీకరణ చెందుతోంది. దేశాల ఎల్లలు చెరిగిపోతున్నాయి. దోపిడీ రూపాలు మారిపోతున్నాయి. అంతకంతకూ వివిధ దేశాలూ, ప్రజానీకంలోని అన్ని విభాగాలూ ఈ క్రమంలో భాగమై పోతున్నాయి. ఈ నేపథ్యంలో తీవ్రమవుతున్న ఆర్థిక, సామాజిక మార్పులను అర్థం చేసుకోవటం, వాటికి తగినట్లుగా సామాజిక విప్లవ శక్తులను సమాయత్తం చేయటం విప్లవకారుల, విప్లవ పార్టీల ముందున్న తక్షణ కర్తవ్యం. అలా చేసేందుకు నిరంతరం విప్లవ శ్రేణులలో సరైన ప్రాపంచిక దృక్పథాన్ని, అంటే ప్రపంచం పట్ల, మార్పుల పట్ల శాస్త్రీయమైన దృష్టిని కలిగించటం నేడు అత్యంత అవసరమై ఉంది.

నూతన సమాజాన్ని నిర్మించాలంటే ప్రజలలో విప్లవ భావాలు నూరిపోయాలి. వారు నిత్యం సాగించే రాజకీయ, ఆర్థిక పోరాటాల ద్వారానే ఈ చైతన్యం రగిలించటం సాధ్యమౌతుందని మహోపాధ్యాయుడు లెనిన్ ఆనాడే చెప్పారు. నూతన సమాజాన్నీ, నూతన మానవుణ్ణీ తయారు చేయటంలో మార్క్సిజం, లెనినిజం పాత్ర చాలా ముఖ్యమైనది. మార్క్సిజం–లెనినిజం ఒక వ్యక్తి యొక్క శాస్త్రీయ, సైద్ధాంతిక దృక్పథాన్ని విస్తృతపరుస్తుంది.

మార్క్సిజం–లెనినిజం మూల సిద్ధాంతాలను అధ్యయనం చేయటం, జనతా ప్రజాస్వామ్యం, సోషలిజం సాధనకోసం జరిగే పోరాటాలకు ఈ సిద్ధాంతంతోగల సంబంధాన్ని అవగాహన చేసుకోవటం ద్వారానే కార్యకర్తలకు బాధ్యతతో కూడిన ప్రవర్తన అలవడుతుంది. ప్రజల పట్ల నమ్రత, తప్పుల పట్ల రాజీలేని వైఖరి, దేశభక్తి, విప్లవాశయం,

శ్రామికవర్గ అంతర్జాతీయతల పట్ల దృఢమైన అభిప్రాయాలను ఆ విధంగా మాత్రమే అలవర్చుకుంటారు.

## శాస్త్రీయ పునాది అవసరం

ప్రపంచాన్ని వివరించటం కాదు, దానిని మార్చాలి అన్నాడు కారల్ మార్క్స్. ఇంకో విధంగా చెప్పాలంటే ప్రపంచం నిరంతరం మారుతూనే ఉంది. అయితే ఆ మార్పులను మనకు (ప్రజలకు) అనుకూలంగా మార్చుకోవటమన్నదే అసలు సమస్య. అలా మార్చాలంటే, 'మార్పు'కు సంబంధించిన 'శాస్త్రం' పైన అవగాహన ఉండాలి. అందుకనుగుణంగా కృషి ఉండాలి.

ఈ జ్ఞానం అబ్బాలంటే ఒకసారి సిద్ధాంతాలన్నింటినీ చదివేస్తే సరిపోతుందని ఎవరైనా అనుకుంటే పొరపాటే. ఎందుకంటే మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతం ఎల్లపుడూ సత్యమై నిలవాలంటే, అది ఎల్లప్పుడూ భౌతికవాస్తవాలతో, జీవితసత్యాలతో సరిపోలి ఉండాలి. మార్క్సిజాన్ని జడపదార్థంగా, పిడివాదంగా కాకుండా కార్యాచరణకు మార్గదర్శిగా, నిత్యనూతనంగా ఉంచాలి. అలా ఉంచాలంటే సిద్ధాంతాన్ని మారుతున్న పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించాలి. అలాంటి శక్తి మనకు ఏర్పడాలంటే మూల సిద్ధాంతాల పట్ల, మార్క్సిస్టు భావసారాంశం పట్ల, సంపూర్ణ అవగాహన సాధించ ప్రయత్నించాలి.

విశ్వం అంతా పదార్థమయం. అంటే అది భౌతికంగా వాస్తవంగా ఉంది. విశ్వం చలనమయం. అంటే విశ్వంలోని ప్రతిదీ నిరంతరం మారుతుంటుంది. అలాగే ఏదీ విడిగాలేదు. ప్రతిదీ పరస్పర సంబంధంలో ఉంది. కాబట్టి మనం ఏ విషయాన్ని గానీ, వస్తువును గానీ పరిశీలించేటపుడు దానిని ఇతర వస్తువుల, విషయాలతో సంబంధంలో చూస్తేనేగానీ సక్రమంగా అర్థం కాదు. మనం ఏ విషయాన్నైతే మార్చాలనుకుంటున్నామో ఆ విషయం లేక వస్తువు గతంలో ఏవిధంగా మారుతూ వచ్చిందో పరిశీలించాలి. అంటే దాని పూర్వచరిత్ర కూడా చూడాలి. ఈ మార్పులు ఆ వస్తువుకు 'బయట'నుండి రావు. అంతర్గతంగా జరిగే మార్పులే దాని అభివృద్ధికి మూలం. అంటే ఒక దేశవిప్లవం మరోదేశ విప్లవకారుల కృషితో రాదు. మహా అయితే

వారు కొంత సహాయం చేయగలరు. అంతే. ఏ దేశ విప్లవమైనా ఆ దేశంలో పరిస్థితులను బట్టి, ఆ దేశ విప్లవకారుల కృషిని బట్టి మాత్రమే విజయం సాధిస్తుంది.

అలాగే ఒక జిల్లాలో రాజకీయ విద్యాకృషి ఆ జిల్లా కార్యకర్తల కృషి వల్లనే సాధ్యం. పై కమిటీలు సహాయం చేయగలవు అంతే. అలాగే ఒక వస్తువులోనే (విషయంలోనే) ఉన్న పరస్పర భిన్న శక్తుల మధ్య ఘర్షణే మార్పుకు కారణం. అంటే విప్లవం సాధించాల్సిన దేశంలో విప్లవకృషితో పాటు, దానిని అడ్డుకునే శక్తులు, పరిస్థితులు కూడా ఉంటాయి. ఈ రెండింటి మధ్యా ఘర్షణ లేకుండా మార్పు సాధ్యం కాదు. మరో ముఖ్య విషయం మన గమనంలో ఉండాలి. మనం చేసే కృషి వల్ల జరిగే మార్పులు మొదట పైకి కనపడవు. పరిణామంలో జరిగే మార్పులు ఒక పరిమితికి చేరాక (నోడల్ పాయింట్) అవి గుణాత్మక మార్పులకు దారితీస్తాయి. రాజకీయ విద్యా కృషిలో ఫలితాలు వెంటనే గొప్పగా కనపడవు. కార్యకర్తల చైతన్యంలో క్రమ క్రమంగా వచ్చే మార్పు కొన్ని సంవత్సరాలకు అద్భుత ఫలితాలనందిస్తుంది.

## వాస్తవం పట్ల వర్గదృష్టి

మార్క్సిస్టు–లెనినిస్టు సిద్ధాంతమూ, దాని విప్లవ కార్యాచరణ యొక్క సారాంశమంతా వాస్తవాలను వర్గదృష్టితో చూడటంలోనూ, ఆ వర్గప్రయోజనాలు కాపాడటంలోనూ, అభివృద్ధి చేయటంలోనూ ఉంది. ఏ వర్గమైనా దాని యొక్క రాజకీయ చైతన్యం ఎంతగా అభివృద్ధి చెందితే దాని వర్గదృష్టి అంత నిశితంగా ఉంటుందన్నాడు లెనిన్. ఈ వర్గదృష్టి ఏర్పడాలంటే సమాజంలోని వర్గ సంబంధాలు అర్థం కావాలి. ప్రజలు వివిధ వర్గాలుగా చీలి ఉన్నారనీ, ఆయా వర్గాల వారు వారి, వారి ప్రయోజనాల కోసమే ఆలోచిస్తారనీ, ప్రయత్నిస్తారనీ ప్రజలకు అర్థం కావాలి. ఇలా అర్థమైన ప్రజలకే వర్గదృష్టి ఏర్పడుతుంది. ముఖ్యంగా పీడిత వర్గాలకు ఇది అర్థం కావాలి. పీడిత వర్గాల ప్రజలకు ఎంత ఎక్కువగా ఇది అర్థమైతే, ఆయా వర్గాల ప్రతినిధులు వివిధ సమస్యలపై తీసుకునే వైఖరులూ, రాజకీయ విధానాలు అంత అర్థవంతంగా ఉంటాయి. అలాంటి రాజకీయ చైతన్యం అభివృద్ధి అవుతున్న కొద్దీ వివిధ వర్గాల ప్రజలకు వారి, వారి వర్గ

దృష్టి పదునెక్కుతుంటుంది. అది లేనపుడు మోసపోతుంటారు. అందుకే లెనిన్ అన్నాడు "ఏ మాటల వెనక ఏ వర్గ ప్రయోజనాలు దాగి ఉన్నాయో తెలుసుకోనంతకాలం ప్రజలు పదే పదే మోసపోతూనే ఉంటారు" అని.

శ్రామికవర్గాలకు ఈ అవగాహన కలిగించాలంటే ముందు కమ్యూనిస్టు కార్యకర్తలకు ఈ దృష్టి బాగా అలవడాలి. సరైన వర్గదృష్టి ఉన్న కార్యకర్త మాత్రమే జరుగుతున్న ఘటనలనూ, పరిణామాలనూ కార్మికవర్గ ప్రయోజనాల కోణంలో అంచనా వేయగలుగుతాడు. అర్థం చేసుకోగలుగుతాడు. ఆ విధంగా ప్రజలకు వివరించగలుగుతాడు. అలా కాకుండా 'సర్వేజనా సుఖినోభవంతు' అన్నట్లుగా అందరి మేలు కోరే 'సర్వసంగ పరిత్యాగులూ, సన్యాసుల్లాగా' కమ్యూనిస్టులు వ్యవహరిస్తే అది వర్గ దృష్టి అనబడదు. అయితే ఒక్కోసారి కొన్ని, కొన్ని విషయాల్లో ఏ వర్గప్రయోజనం, ఏ రూపంలో దాగి ఉందో ఒక పట్టాన అర్థం కాకపోవచ్చు కూడా. అలాంటి పరిస్థితి గురించి లెనిన్ ఇలా అంటాడు "ఏ రాజకీయ, సామాజిక వర్గాలు, శక్తులు ఆ ప్రతిపాదనల వెనుక ఉన్నాయో వెంటనే అర్థం కానపుడు మనం ఒక ప్రశ్న వేసుకోవాలి. అదేమంటే 'ఇందువల్ల ఎవరు లాభపడతారు?' అని. అంటే సమాజంలో ఒక కొత్త విషయం, చట్టం, వాదన, ప్రతిపాదన వచ్చినపుడు దానివల్ల ఎవరు లాభపడతారో తెలుసుకుంటే అది ఏ వర్గప్రయోజనాల కోసం వచ్చిందో తెలుసుకోవచ్చు. తద్వారా దానిని మనం వ్యతిరేకించాలా, సమర్థించాలా అనేది కూడా అర్థమౌతుంది. అయితే ఒక్కోసారి ప్రత్యక్షంగా ఒక వర్గానికి లాభం, పరోక్షంగా మరో వర్గానికి లాభం జరిగే సందర్భాలు కూడా ఉంటాయి. ఉదాహరణకు పెట్టుబడిదారీ ప్రభుత్వాలు పేదలకిచ్చే రాయితీలు తక్షణం పేదలకు ఆర్థికంగా ఉపయోగపడినా, పరోక్షంగా పెట్టుబడిదార్లకు రాజకీయ ప్రయోజనాలు సాధించి పెడతాయి.

## రాజకీయాలకతీతం అనేదేదీ లేదు

బూర్జువా సమాజంలో రాజకీయాలకతీతంగా ప్రజాసేవ వగైరా మాటలు వినపడుతుంటాయి. ఇది అర్థంలేని మాట. వర్గ సమాజంలో రాజకీయాల (వర్గ ప్రయోజనాల) కతీతంగా ఏదీ ఉండదు. ఇది బూర్జువా వర్గప్రయోజనాలకు తొడిగే ముసుగు మాత్రమే. లెనిన్ ఇలా అంటాడు "పార్టీలకతీతం అనే సూత్రం దోపిడీగాళ్ళు,

పాలకులు, అన్నీ సమకూరిన ధనికులూ చేసే ముసుగుతొడిగిన వంచన మాత్రమే." "ఇలాంటి నినాదాలను ప్రచారం చేయటం అంటే శ్రామికులనూ, పేదలనూ బూర్జువా భావజాలానికీ, రాజకీయాలకూ లోబడేట్లు చేయటం తప్ప మరోటి కాదు." ఎవరైనా రాజకీయాలకు దూరంగా, ప్రజాపోరాటాలను పట్టించుకోకుండా తటస్థంగా ఉండటం కూడా అంతిమంగా బూర్జువావర్గాలకు ఉపయోగపడటంగానే అర్థం చేసుకోవాలి. ఎందుకంటే కార్యాచరణలోకి రాకపోవటం అంటే సామాజిక మార్పును కోరుకోకపోవటం. అంటే ఉన్న బూర్జువా సమాజాన్ని యధాతథంగా ఉంచాలని కోరుకోవటం తప్ప వేరుగాదు.

## నైపుణ్యమూ, సృజనాత్మకత

నూతన సమాజ నిర్మాణం అనేది సిద్ధాంత శిక్షణ పొందిన వృత్తి విప్లవకారులు లేకుండా సాధ్యంకాదు. ఆ మాటకొస్తే విప్లవమే కాదు, ఇంకే పనికైనా మార్క్సిస్టు (గతితార్కిక) ప్రాపంచిక దృక్పథం అనేది ఆ పనిలో నైపుణ్యానికీ, సృజనాత్మకతకూ ఉపయోగపడుతుంది. మార్క్సిజం–లెనినిజం అపరిమితమైన విజ్ఞాన సముపార్జనకు మార్గాలు తెరుస్తుంది. ఎవరైతే మార్క్సిజం–లెనినిజం సిద్ధాంతంలో నిష్ణాతులౌతారో, వారు ఆచరణాత్మక సమస్యలకు చక్కని పరిష్కారాలు చూపగలిగిన శక్తిగలవారుగా ఉంటారు. సిద్ధాంతం–ఆచరణ రెండూ కూడా ఒకదానిపై ఒకటి ఆధారపడి అభివృద్ధి అవుతాయి. ఇంకోవిధంగా చెప్పాలంటే ఒకటి లేకుండా మరొకటి లేవు. అయితే ఏదిముందు? ఏది వెనుక? అనే సమస్య వస్తుంది. గతకాలపు ఆచరణ లేకుండా సిద్ధాంతం లేదు. ఆ సిద్ధాంత అవగాహన లేకుండా ప్రస్తుత ఆచరణ లేదు. అందువల్ల సిద్ధాంతం పుట్టటానికి ఉపయోగపడిన ఆచరణగా చూస్తే ఆచరణే ముందు, తర్వాతే సిద్ధాంతం. మరోవైపు ప్రస్తుతం మనం సాగించాల్సిన విప్లవ కార్యాచరణతో పోలిస్తే, విప్లవసిద్ధాంతం లేకుండా విప్లవం (విప్లవకార్యాచరణ) లేదు. అందువల్ల విప్లవ సిద్ధాంతమే ముందు. ఆ తర్వాతే విప్లవం అని అర్థం చేసుకోవాలి. ప్రతి పనికీ తర్ఫీదు అవసరం. మానవాళి విముక్తికోసం సాగే మహత్తర విప్లవకార్యాచరణకు అది మరింత అవసరం. మన మహోపాధ్యాయులు మార్క్స్, ఎంగెల్స్, లెనిన్‌ల మూల రచనలు చదవకుండా మార్క్సిజం–లెనినిజంను నేర్చుకోవటం సాధ్యంకాదు. అలా నేర్చుకోకుండా మనకు శాస్త్రీయ దృక్పథం ఏర్పడటంగానీ, కార్యాచరణలో గతితార్కిక

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Adhyayanam+Aacharana**

* * *